# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక

TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 55 ఆదివారం 05.04.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar

## ఫార్మా కంపెనీల పై100-శాతం సుంకాలు



వాషింగ్టన్ :తెలంగాణ కెరటం: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విదేశీ పేటెంట్ ఔషధాలపై ఏకంగా 100 శాతం దిగుమతి సుంకాలు విధించాలని నిర్ణయించారు. దీంతో పేటెంట్ కలిగిన స్పెషా లిటీ డ్రగ్స్, కీలకమైన ఔషధ ముడి పదార్థాలను ఎగుమతి చేసే భారతీయ కంపెనీలపై ఈ భారం తక్షణమే పడనుంది. అమెరికా మార్కెట్‌పై భారీగా ఆధారపడిన ఫార్మా కంపెనీలు అక్కడ తమ తయారీ కేంద్రా లను నెలకొల్పాలని లేకపోతే భారీ పన్నులు చెల్లించాలనే ట్రంప్ నిబంధనలు అంతర్జా తీయ ఫార్మా వాణిజ్య వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలైన ఐర్లాండ్, జర్మనీలకు కొంత పన్ను మినహాయింపు లభిం చినా.. భారత్ వంటి దేశాల పేటెంట్ ఉత్పత్తులకు ఈ వెసులుబాటు లేకపోవడం ఇక్కడి కంపెనీల పోటీతత్వాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని ఫార్మా కంపెనీలు ఆందోళన వ్యక్తం చేస్తోన్నాయి. భారత్ నుండి అమెరికాకు వెళ్లే ఔషధ ఎగుమతుల్లో 90 శాతం వరకు చౌకగా లభించే జెనరిక్ మందు లపై ఈ ముప్పు ఉండదని ఆ వర్గాలు తెలిపాయి. అయిన ప్పటికీ ప్రస్తుతం మినహాయింపు పొందిన జెనరిక్ మందుల భవిష్యత్తుపై కూడా నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ మినహా యింపు కేవలం ఏడాది కాలా నికేనని ఆ తర్వాత అమెరికా వాణిజ్య శాఖ దీన్ని పున: పరిశీలిస్తుందని ప్రకటించడం భారత ఫార్మా రంగానికి పెద్ద హెచ్చరికగా మారింది.ఇప్పటికే దేశీయంగా పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, సరఫరా గొలుసులో ఇబ్బందు లతో సతమతమవుతున్న ఇక్కడి కంపెనీలకు అమెరికాలో అద నపు సుంకాలు తోడైతే లాభదా యకత భారీగా పడిపోయే ప్రమాదం ఉంది. ఒకవేళ ఏడాది తర్వాత జెనరిక్ మందులపై కూడా ఆంక్షలు విధిస్తే అది భారత ఎగుమతు లపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా అక్కడి సామాన్యుడికి అందే చౌక వైద్యంపై ట్రంప్ నిర్ణయాలు గొడ్డలిపెట్టుగా మారనున్నాయి. ట్రంప్ నిర్ణయాల వల్ల భారత పారిశ్రామికవృద్ధికి, ఉద్యోగ అవకాశాలకు ఆటంకంగా మారే అవకాశముందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నాయి. రాబోయే రోజుల్లో అమెరికాతో జరిగే వాణిజ్య చర్చల్లో భారత్ ఈ సుంకాల నుండి శాశ్వత మినహాయింపు పొందగలిగితేనే ఫార్మా రంగం తన పట్టును నిలబెట్టుకోగలదని అభిప్రాయపడుతున్నారు.



# ఈగిల్.. డౌన్!

## అమెరికాకు ఇరాన్ షాక్

- ఒకే రోజు రెండు జెట్స్, హెలికాప్టర్ కూల్చివేత
- ఇద్దరు పైలెట్స్ సేఫ్..
- మరొకరు గల్లంతు
- ఆ పైలెట్ ఆచూకి చెబితే భారీ నజరానా ప్రకటించిన ఇరాన్
- ఇరాన్ భూభాగంలో చిక్కుకున్న పైలెట్
- రక్షించేందుకు రంగంలోకి దిగిన అమెరికా

3

అధునాతన వైమానిక దళంలో ప్రపంచాన్ని భయ పెడుతున్న అమెరి కాకు ఇరాన్ షాక్ ఇచ్చింది.. తమ భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన రెండు జెట్స్, ఒక హెలికాప్టర్‌ను కూల్చివేసింది. అమెరికా, ఇజ్రాయెల్ తమపై వేల సార్లు బాంబులు వర్షం కురిపించినా తమ సైనిక శక్తి బలం ఎంత మాత్రం తగ్గలేదని ఈ కూల్చివేతలతో ఇరాన్ ప్రపంచానికి చాటింది.

తెలంగాణ కెరటం:

కిలోల కొద్దీ బంగారు ఆభరణాలు ధరించి, సోషల్ మీడియాలో గోల్డ్ మెన్‌గా గుర్తింపు పొందిన వారిపై ఆదాయపు పన్ను శాఖ కొరడా ఝుళిపిస్తోంది. తాజాగా గచ్చిబౌలికి చెందినయాదగిరిచిన్న గౌడ్ అలియాస్ దర్గా చిన్న పహిల్వాన్ నివాసంలో ఐటీ అధికారులు జరిపిన తనిఖీలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. సోషల్ మీడియా ప్రొఫైలింగ్ ఆధారంగా జరిగిన ఈ దాడుల్లో సుమారు ఒక కోటి రూపాయల విలువైన బంగారాన్ని అధి కారులు గుర్తించారు. ఈ కేసు కేవలం బంగారం స్వాధీనం చేసుకోవడానికే పరిమితం కాలేదు. ఏప్రిల్ 1, 2025 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025లోని సెక్షన్ 247కింద దేశంలోనే జారీ చేసిన మొదటి వారెంట్ ఇదే కావడం గమనార్హం. కాగా, ఐటీ శాఖ రాడార్‌లో చిక్కుకున్న మూడో గోల్డ్ మెన్ చిన్న పహిల్వాన్. కాగా, అంతకుముందు కొండ విజయ్‌కుమార్ వద్ద లెక్కల్లో లేని బంగారాన్ని సీజ్ చేశారు. సూర్య భాయ్ అనే వ్యక్తి హడావుడి చూసి అధికారులు దాడులు చేయగా, ఆయన ధరించిన ఆభరణాల్లో ఎక్కువ భాగం రోల్డ్ గోల్డ్‌గా తేలింది. టీవీ ఇంటర్వ్యూలు, యూట్యూబ్ వీడియోలు, సోషల్ మీడియా రీల్స్‌ను నిశితంగా పరిశీలిస్తున్న ఐటీ విభాగం.. వ్యక్తుల జీవనశైలికి, వారు చెల్లిస్తున్న పన్నులకు పొంతనలేకపోతే వెంటనే దాడులకు సిద్ధమవుతోంది.

తెలంగాణ కెరటం:




- ఐటీ రాడార్‌లో గోల్డ్‌మెన్..

4

# బంగారు.. బాబులు!

## ఇన్‌స్టా, యూట్యూబ్‌లపై ఐటీ నజర్

- సోషల్‌మీడియా మోజుతో ఆభరణాలతో షో
- వీడియోలు, ఇంటర్వ్యూలను పరిశీలిస్తున్న అధికారులు
- వేటాడుతున్న ఆదాయపు పన్ను శాఖ.. బంగారుబాబుల గుండెల్లో ఐటీ రైళ్లు
- చోటా పహిల్వాన్ నగలు సీజ్.. 700 గ్రాములకు చూపించని ఆధారాలు
- అంతకుముందు కొండా, సూర్యభాయ్‌కి ఝలక్
- ఆధారాలు అందజేస్తానన్న కొండా విజయ్‌కుమార్

## తెలంగాణ పోలీసుల హ్యాట్రిక్ విజయం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు



హైదరాబాద్:తెలంగాణ కెరటం:తెలంగాణ పోలీసు బృందాలు అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో వరుసగా మూడోసారి ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకుని హ్యాట్రిక్ సాధించాయి. సీఐడీ పర్యవేక్షణలో నిరంతర శిక్షణతో ఈ విజయం నమోదు చేశాయి. వరుస విజయాలతో జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసులు మరో సారి తమ ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీసు బృందానికి శుక్రవారం అభినందనలు తెలిపారు. డీజీపీ శివధర్ రెడ్డి, సీఐడీ అడిషనల్ డీజీ చారు సిన్హాను అభినందించారు. ఈ విజయం రాష్ట్ర పోలీసుల కృషి, క్రమశిక్షణకు నిదర్శనమని తెలిపారు. 2024లో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో, 2025లో జార్ఖండ్‌లోని రాంచీలో, 2026లో మహా రాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన 69వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లో వరుసగా తెలంగాణ ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈసారి నాగ్‌పూర్‌లో జరిగిన 69వ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్ర బృందం అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీతో పాటు యాంటీ-సాబోటేజ్ చెక్, వీడియోగ్రఫీ, కంప్యూటర్ అవేర్‌నెస్ విభాగాల్లో విజేతగా నిలిచింది. శాస్త్రీయ దర్యాప్తు సహాయాలు, పోలీస్ ఫోటోగ్రఫీ విభాగాల్లో రన్నరప్ సాధించింది.

## కొండారెడ్డిపల్లి లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

2

## మెట్ పల్లి మున్సిపల్ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



తెలంగాణ కెరటం మెట్ పల్లి పట్టణ ప్రతినిధి ఏప్రిల్ 04. ఈరోజు మెట్ పల్లి పాత మున్సిపల్ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ వర్కర్స్ మరియు అన్ని సెక్షన్ల పనిచేసే కార్మికులు సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన అధ్యక్షులుగా లంక శ్రీకాంత్ ఉపాధ్యక్షులుగా ఉల్లెందుల శ్రీనివాస్ కార్యదర్శిగా అంతడుపుల అనిల్ సహాయ కార్యదర్శిగా లింగంపల్లి రజిత కోశాధికారిగా లంక సంజీవ్ కమిటీ సభ్యులుగా పి గంగాధర్, వి నరేష్, తాండ్ర సుమన్, ఎల్ మహేష్, ఎండి షాకిల్, టీ నవీన్, మధురమ్మ, పొట్ట శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుని సాలువాలతో సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు కొత్త అధ్యక్ష కార్యదర్శి కి నూతన కార్యవర్గానికి మునిసిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి కమిషనర్ మేడం మరియు ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్ మున్సిపల్ సిబ్బంది, కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు

## గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం
## సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్



తెలంగాణ కెరటం ప్రజా ప్రతినిధి ఏప్రిల్ 04: గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహన్ అన్నారు. శనివారం నందిగామ మండల పరిధిలోని సిడి తాండలోని మైసమ్మ దేవాలయ ఆవరణలో సర్పంచ్ గబ్రు చౌహాన్ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోరు మోటార్‌ను తాండ పెద్దలతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ.. ప్రజా అవసరాలను గుర్తించి, వాటిని తీర్చడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని పేర్కొన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వారికి నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. బడుగుల ఆశాజ్యోతి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిశానిర్దేశంలో తాండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గారి పూర్తి సహకారంతో ప్రత్యేక నిధులను మంజూరు చేయించి, నందిగామ మండలంలోనే సిడి తాండను ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి పిలుపునిచ్చారు. ఏళ్ళ తరబడి ఎదురుచూస్తున్న తమ నీటి సమస్యను సర్పంచ్ సొంత ఖర్చుతో పరిష్కరించడంపై తండా గిరిజన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధికి ఆయన చూపిస్తున్న చొరవను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు బుజ్జి శంకర్, నందిగామ మండల ఎస్టీ సేల్ అధ్యక్షుడు, వార్డ్ సభ్యుడు శ్రీను నాయక్, నగేష్ నాయక్, శాంతి శ్రీను, పత్తి శ్రీను నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రూప్ సింగ్ నాయక్, చందర్ నాయక్, కిషన్ నాయక్, నరేష్ నాయక్, సేవ్య నాయక్, హేమంత్ నాయక్, కిషన్ నాయక్ తో పాటు తండా పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదాతను ఆదుకోండి..

- **రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి**
- **ప్రతి ఎకరాకు పెట్టుబడి సాయం అందించాల్సిందే**
- **బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి డిమాండ్**



తెలంగాణ కెరటం ఏప్రిల్ 04 గుమ్మడి దల మున్సిపాలిటీ పటాన్ చెరువు ప్రతినిధి రాష్ట్రంలోని రైతులకు అందాల్సిన రైతుబంధు నిధులను ప్రతి ఎకరాకు ఎటువంటి నిబంధనలు లేకుండా వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోనీ సిజిఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాల వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో కేసీఆర్ హయాంలో ప్రతి రైతుకు సకాలంలో పెట్టుబడి సాయం అందించారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం రైతుబంధు నిధుల విడుదలలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. నిధులు పూర్తిస్థాయిలో విడుదల కాకపోవడంతో రైతులు సాగు ఖర్చుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి, నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి మహేష్ జయపాల్ రెడ్డి, దర్గా శీను రైతులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ ర్యాలీలో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్



తెలంగాణ కెరటం ఏప్రిల్ 04 పటాన్ చెరువు ప్రతినిధి క్రైస్తవులు పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో పటాన్‌చెరు నియోజకవర్గ క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ "ప్రభువైన యేసు క్రీస్తు బోధించిన ప్రేమ క్షమ సేవా భావాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. గుడ్ ఫ్రైడే ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకునే పవిత్రమైన రోజు. సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం పరస్పర గౌరవ భావనలు పెంపొందాలని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ సీనియర్ నాయకులు మధుసూదన్ మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ నర్రా భిక్షపతి వెంకటేష్ ప్రసాద్ దేవిడ్ నరేష్ జీవన్ పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు, క్రైస్తవ సోదర సోదరీమణులు యువత ఎంపిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజుగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ కాలంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఇకపై అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులకు సరైన ధరలు, సకాలంలో కొనుగోలు, మార్కెట్ సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతు బతుకుదెరువు మాత్రమే కాదు, అతని ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. పంటల కొనుగోలు సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ కమిటీలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వివరించారు. రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు గోదాములు, తూకం యంత్రాలు, రవాణా సౌకర్యాలు అన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాబోయే సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, కొనుగోలు కేంద్రాలను ముందుగానే సిద్ధం చేయడం, మద్దతు ధరలు రైతులకు లాభదాయకంగా ఉండేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. రైతు ఉత్పత్తికి సరైన విలువ దక్కేలా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని అన్నారు. రైతు బాంధవుడు, రైతు సమస్యలు ఎరిగిన వాడు.. రైతు కష్టాలను దగ్గరుండా చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సంబందించిన పంట రుణాలను అది కూడా ఏకకాలంలో రూ. 2లక్షల రుణ మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారిన నాయకుడు రేవంత్‌రెడ్డి ఒక్కరేనన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు.

ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అలాగే పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను, ఉత్సాహవంతులైన యువతను ప్రోత్సహించడం, వారికి నామినేటెడ్ పదవులు, పార్టీ బాధ్యతలలో సముచిత ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమైన విధానమనీ, ఈ మార్పుల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు.

## కొండారెడ్డిపల్లి లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 4): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సొంత గ్రామం అయిన నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని వంగుర్ మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసినట్టువంటి యూనియన్ బ్యాంక్ శాఖను, అదేవిధంగా నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయాన్ని శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూకొండారెడ్డి పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులు ఘనంగా నిర్వహించబడ్డాయని. అందులో భాగంగా వివిధ శాఖల అభివృద్ధి పనులు.. నూతనంగా నిర్మించినట్టువంటి నేషనల్ హైవే రోడ్డు, పాల శీతిలీకరణ కేంద్రం భవనము, గ్రామంలో వైర్ లెస్ సీ.సీ కెమెరా టీవీ లు, గ్రామంలోనీ ప్రతి ఇంటికి నూతన సోలార్ యూనిట్, నూతన యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభోత్సవం, నూతన మిషన్ భగీరథ టఇంట్రాఊ పైప్ లైన్ కనెక్షన్, గ్రామంలో చిల్డ్రన్స్ పార్క్ ఓపెన్ జిమ్, కొండారెడ్డి పల్లి గ్రామం నుంచి పోల్కంపల్లి గ్రామానికి నూతన రోడ్డు పనులు ఇలాంటివి మరెన్నో పనులు కొండారెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించడం జరిగిందని రాబోయే రోజుల్లో కొండారెడ్డి పల్లి గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో అభివృధి చెయ్యడమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కొండరెడ్డి పల్లి గ్రామ ముద్దుబిడ్డ గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రత్యేక లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవీన్ రెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డీ సోదరుడు కృష్ణరెడ్డి, కొండారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య, మరియు యూనియన్ బ్యాంకు ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

## సెక్యులరిజం ముసుగులో హిందుత్వాన్ని కించపరుస్తున్న కాంగ్రెస్ నాయకులు హిందువుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

### బిజెపి జిల్లా నాయకులు నలువాల తిరుపతి, మర్రిపెల్లి సత్యమ్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 04 : కులం, మతం, దేవుడంటూ కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిందని శ్రీరామచంద్రుడు ఏమైనా బిజెపి సొత్తా ఆయన బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకున్నాడా అంటూ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. సెక్యూలరిజం ముసుగులో హిందూ ధర్మాన్ని హిందూ దేవి దేవతలను విమర్శించడం కాంగ్రెస్ నాయకులకు ఫ్యాషన్ అయిందని హిందుత్వాన్ని ఎవరు విమర్శించిన సహించేది లేదని హెచ్చరించారు. ఇటీవల పీసీసీ ఎస్సి సెల్ అధ్యక్షుడిగా మానకొండూర్ ఎమ్మెల్యే వేదమంత్రోచ్చరణల మధ్య ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బ్రాహ్మణులు చదివిన వేద మంత్రాలు లం...కొడుక, ల..కొడుక అన్నట్లు ఉన్నాయని, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీశాయని అన్నారు. హిందువుల ఓట్లతో గెలిచి హిందువుల మనోభాలను దెబ్బతీసిన కాంగ్రెస్ నాయకులు భేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి కూడా హిందూమతంలో పెండ్లి కానోల్లకు ఒక దేవుడు మందు తాగే వాళ్లకు ఎల్లమ్మ, పోచమ్మ రెండు పెళ్లిళ్లు చేసుకుంటునోళ్లకు మరో దేవుడు కల్లు,కోడి తినేటోల్లకు ఇంకో దేవుడు అంటూ కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడి కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని నిరూపించుకున్నారని ఎద్దేవా చేశారు. హిందువుల ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి గొడ్డు మాంసం, పంది మాంసం తినే వారి గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. హిందూ సంప్రదాయ పెళ్లిల్ల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి చారు ఔరత్ చాలిస్ బచ్చే అనే వాళ్ల గురించి స్వేచ్ఛ పేరుతో విచ్చలవిడి శృంగారాన్ని ప్రోత్సహించి కాంట్రాక్టు వివాహాలు చేసుకునే మతాల గురించి ఎందుకు మాట్లాడలేదని సెక్యులరిజం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. గతంలో పార్లమెంట్ సాక్షిగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ హిందూ దేవి దేవతలు హింసవాదులని అందుకే త్రిశూలం, శంకు,చక్రం, ఖడ్గం లాంటి ఆయుధాలు కలిగి ఉన్నారని చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజలు మరచిపోకముందే పీసీసీ అధ్యక్షులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అన్నారు. గత ముఖ్యమంత్రి హిందూ గాల్లు, బొందుగాల్లు అన్నందుకు హిందువులు బొంద పెట్టారని హిందువులు సౌమ్యులు అమాయకులు అని ఏది మాట్లాడిన చెల్లుతుందన్న ధోరణిలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని రానున్న ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని హిందువులు పాతాలంలోకి పాతిపెట్టి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని అన్నారు. రామ మందిర నిర్మాణాన్ని సుప్రీం కోర్టులో అడ్డుకొని రాముని అస్థిత్వాన్ని ప్రశ్నించి ఆధారాలు చూపమని అడిగింది కాంగ్రెస్ పార్టీకి చెందిన న్యాయవాదులే అన్న విషయం పీసీసీ అధ్యక్షుడు తెలుసుకోవాలని అన్నారు. రాముడు బిజెపి పార్టీ అంతర్జాతీయ అధ్యక్షులు అని హనుమంతుడు అంతర్జాతీయ యువమోర్చ అధ్యక్షులు అని సీతామాత అంతర్జాతీయ మహిళా మోర్చా అధ్యక్షులు అని అన్నారు. బిజెపి హామీల గురించి అడిగే ముందు ఆరు గ్యారంటీల అమలు గురించి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. తెలంగాణాలో ఎన్నికల సంఘం చెప్పట్టిన ప్రత్యేక సమగ్ర సవరణతో కాంగ్రెస్ ఓటుంబ్యాంక్ కోల్పోతుందన్న బాధలో ఎన్నికల సంఘాన్ని నిందించడం సరికాదన్నారు. ఈసమావేశంలో బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు ఇట్నేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం
తెలుగు దిన పత్రిక



# సలేశ్వరం జాతర సందర్భంగా అడవి ప్రాంతంలో శుభ్రత చేపట్టిన అటవీశాఖ సిబ్బంది

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 4): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అడవి ప్రాంతంలో ఈనెల 1వ తేదీ నుండి మూడవ తేదీ వరకు జరిగిన సలేశ్వరం జాతర సందర్భంగా అటవీ ప్రాంతాల్లో ప్రయాణించిన భక్తులు పారవేసిన ప్లాస్టిక్ మరియు వ్యర్ధపదార్థాలను తొలగించేందుకు అటవీశాఖ అధికారులు విస్తృతస్థాయిలో శుభ్రత చర్యలు చేపట్టారు. ఈ శుభ్రత కార్యక్రమంలో దాదాపు 170 మంది గిరిజన వాలంటీర్లను నియమించి అడవి ప్రాంతాన్ని శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. వన్యప్రాణులకు హాని కలగకుండా అడవి ప్రాంతంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు విభజించి ప్లాస్టిక్ ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు, ఇతర వ్యర్థ పదార్థాలు, చెత్త సేకరణ తరలింపు పనులను వేగవంతం చేశారు.



- ఐటీ రాడార్‌లో గోల్డ్‌మెన్..

# బంగారు.. బాబులు!



- సోషల్‌మీడియా మోజుతో ఆభరణాలతో షో
- ఇంటర్వ్యూలను పరిశీలిస్తున్న అధికారులు
- వేటాడుతున్న ఆదాయపు పన్ను శాఖ
- బంగారుబాబుల గుండెల్లో ఐటీ రైళ్లు
- చోటా పహిల్వాన్ బంగారు నగలు సీజ్
- 700 గ్రాములకు చూపించని ఆధారాలు
- అంతకుముందు కొండా, సూర్యభాయ్‌కి ఝులక్
- ఆధారాలు అందజేస్తానన్న కొండా విజయ్‌కుమార్

**ఇన్‌స్టా, యూట్యూబ్‌లపై ఐటీ నజర్**

ఒంటిపై కిలోల కొద్దీ బంగారు ఆభరణాలు ధరించి, సోషల్ మీడియాలో గోల్డ్ మెన్‌గా గుర్తింపు పొందిన వారిపై ఆదాయపు పన్ను శాఖ కొరడా ఝుళిపిస్తోంది. తాజాగా గచ్చిబౌలికి చెందిన యాదగిరి చిన్న గౌడ్ అలియాస్ దర్గా చిన్న పహిల్వాన్ నివాసంలో ఐటీ అధికారులు జరిపిన తనిఖీలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. సోషల్ మీడియా ప్రొఫైలింగ్ ఆధారంగా జరిగిన ఈ దాడుల్లో సుమారు ఒక కోటి రూపాయల విలువైన బంగారాన్ని అధికారులు గుర్తించారు. ఈ కేసు కేవలం బంగారం స్వాధీనం చేసుకోవడానికే పరిమితం కాలేదు. ఏప్రిల్ 1, 2025 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025లోని సెక్షన్ 247కింద దేశంలోనే జారీ చేసిన మొదటి వారెంట్ ఇదే కావడం గమనార్హం. గతంలో అమల్లో ఉన్న 1961నాటి చట్టంలోని సెక్షన్ 132 స్థానంలో ఇప్పుడు ఈ కొత్త నిబంధనలను అధికారులు ప్రయోగించారు. తెలంగాణ కెరటం:

## రియల్ వ్యాపారిగా చోటా పహిల్వాన్..

గచ్చిబౌలి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారిగా, స్థానిక నాయకుడిగా చలామణి అవుతున్న చిన్న పహిల్వాన్ వద్ద మొత్తం 900గ్రాముల బంగారం ఉండగా.. అందులో 700 గ్రాములకు సంబంధించి ఎలాంటి లెక్కలు చూప కపోవడంతో ఐటీ శాఖ బంగారాన్ని సీజ్ చేసింది. మిగిలిన 150200 గ్రాములను వ్యక్తిగత అవసరాల కోసం వదిలిపెట్టారు. కేవలం ₹4 లక్షల వార్షిక ఆదాయాన్ని మాత్రమే రిటర్న్స్‌లో చూపిస్తూ, కోట్లాది రూపాయల ఆస్తులు, కిలోల కొద్దీ బంగారం ధరించడంపై అధికారులు ఆయనను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

## సోషల్ మీడియాపై ఐటీ నిఘా..

ఐటీ శాఖ రాడార్‌లో చిక్కుకున్న మూడో గోల్డ్ మెన్ చిన్న పహిల్వాన్. కాగా, అంతకుముందు కొండ విజయ్‌కుమార్ అనే వ్యక్తి వద్ద కూడా లెక్కల్లో లేని బంగారాన్ని సీజ్ చేశారు. సూర్య భాయ్ అనే వ్యక్తి హడావుడి చూసి అధికారులు దాడులు చేయగా, ఆయన ధరించిన ఆభరణాల్లో ఎక్కువ భాగం రోల్డ్ గోల్డ్, పూత పోయించినవని తేలడం చర్చనీయాంశమైంది. టీవీ ఇంటర్వ్యూలు, యూట్యూబ్ హోమ్ టూర్ వీడియోలు, సోషల్ మీడియా రీల్స్‌ను నిశితంగా పరిశీలిస్తున్న ఐటీ విభాగం.. వ్యక్తుల జీవనశైలికి, వారు చెల్లిస్తున్న పన్నులకు పొంతనలేకపోతే వెంటనే దాడులకు సిద్ధమవుతోంది.

## ఆధారాలన్నీ అందజేస్తా: విజయ్‌కుమార్

ఈ మధ్య ఢిల్లీ వెళ్లినప్పుడు ఒంటిపై ఉన్న బంగారాన్ని చూసి ఐటీ అధికారులు సందేహంతో తనను విచారించారని తెలంగాణ గోల్డ్ మ్యాన్ కొండా విజయ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. ఈ విచారణలో గోల్డ్ ఒరిజనలా? కాదా? అని తనిఖీ చేశారని చెప్పారు. అలాగే హవాలా లింకులు ఉన్నాయా? అని ప్రశ్నించారని తెలిపారు. తాను ధరించిన బంగారానికి సంబంధించిన డాక్యుమెంట్స్ అడిగారని.. అప్పటికప్పుడు ఇంటి నుంచి పంపిన డాక్యుమెంట్స్‌ను ఐటీ అధికారులకు చూపించానని పేర్కొన్నారు. అయితే..కేజీ బంగారానికి సంబంధించిన ఆధారాలు చూపకపోవడంతో దాన్ని సీజ్ చేశారని వివరించారు. తనను ఐటీ అధికారులు అదుపులోకి తీసుకున్న సమయంలో తన ఒంటిపై 3 కేజీల బంగారం ఉందన్నారు. నోటీసులు అందిన తర్వాత సీజ్ చేసిన కేజీ బంగారానికి సంబంధించిన బిల్స్ అప్పగిస్తానని పేర్కొన్నారు. తనకు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలంగాణ గోల్డ్ మ్యాన్ విజయకుమార్ వెల్లడించారు.





## పట్టిస్తున్న ఇంటర్వ్యూలు

యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో లైకులు, ఫాలోవర్ల కోసం ఆస్తులను ప్రదర్శించడం ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖకు ఇన్విటేషన్ ఇచ్చినట్లు అవుతోంది. రియల్ ఎస్టేట్ సెటిల్‌మెంట్లు, జీపీఏ లావాదేవీల ద్వారా నగదు రూపంలో సంపాదిస్తూ, బంగారంగా మార్చుకుంటున్న వారిపై అధికారులు ఇకపై మరింత కఠినంగా వ్యవహరించే సూచనలు కనిపిస్తున్నాయి.



# న్యూ బస్ స్టాండ్‌లో హత్య చేసి పరారీలో ఉన్న నిందితుడి అరెస్ట్ మరియు రిమాండ్ కు తరలింపు

**–సెల్ ఫోన్, నగదు కోసం దాడి -- నిందితుడి నుండి ఫోన్ స్వాధీనం**

**–కేసును ఛేదించిన కామారెడ్డి పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ**

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4: వివరాలు వెల్లడించిన కామారెడ్డి ఏఎస్పి బి చైతన్య రెడ్డి ఐపిఎస్ కామారెడ్డి పట్టణంలోని న్యూ బస్ స్టాండ్‌లో గత ఫిబ్రవరిలో సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేవలం మొబైల్ ఫోన్, నగదు కోసం తోటి కూలీని అత్యంత కిరాతకంగా హతమార్చిన నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, ఐపిఎస్ వివరాలను వెల్లడించారు. గత ఫిబ్రవరి 12వ తేదీ రాత్రి సుమారు 8:55 గంటల సమయంలో, కామారెడ్డి బస్ స్టాండ్ ఎంక్వయిరీ కౌంటర్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య మొబైల్ ఫోన్ విషయమై ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో నిందితుడు బాధితుడైన శ్రీనివాస్ (కూలీ) పై ముఖం మరియు ఛాతిపై విచక్షణారహితంగా దాడి చేసి, కిందపడేసి చంపాడు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్ మరియు రూ. 300 నగదును దోచుకుని అక్కడి నుండి పరారయ్యాడు. ఇట్టి విషయం పై బస్ స్టాండ్ కంట్రోలర్ శ్రీ షెర్ల సత్య గౌడ్ ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగినది




**ఘటన వివరాల్లోకి వెళ్తే:**

గత ఫిబ్రవరి 12వ తేదీ రాత్రి సుమారు 8:55 గంటల సమయంలో, బస్టాండ్ ఎంక్వయిరీ కౌంటర్ వద్ద నిందితుడు ఆకాష్ నాగురావ్ కోవె, మరో కూలీ అయిన శ్రీనివాస్‌తో మొబైల్ ఫోన్ విషయమై గొడవకు దిగాడు. ఈ క్రమంలో నిందితుడు శ్రీనివాస్‌పై ముఖం మరియు ఛాతిపై తీవ్రంగా దాడి చేయడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న ఒప్పో (ఒప్పో) మొబైల్ ఫోన్ మరియు రూ. 300 నగదును దోచుకుని నిందితుడు పరారయ్యాడు. బస్టాండ్ కంట్రోలర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తులో భాగంగా నిందితుడు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో తలదాచుకున్నట్లు గుర్తించారు. ఈరోజు కామారెడ్డి రైల్వే స్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు నిందితుడిని పట్టుకుని విచారించగా, అతను తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుండి చోరీకి గురైన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, అతడిని రిమాండ్‌కు తరలించారు.

**నిండుతుని వివరాలు:** ఆకాష్ నాగురావ్ కోవె నాగురావ్ కోవె, వయస్సు: 28 సం , పంగిడి గ్రామం, అర్ని తలోక్ యవత్మాల్ జిల్లా మహారాష్ట్ర రాష్ట్రం. రికవరీ సొత్తు: నిందితుడి వద్ద నుండి మరణించిన వ్యక్తికి సంబదించిన ఒక ఒప్పో కంపెనీ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొనైనది ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ బి. నరహరి, ఏఎస్ఐ రంగా రావు, కానిస్టేబుళ్లు కమలాకర్, రాజు, సంపత్ లను జిల్లా ఎస్పీ మరియు ఏఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, నిందితుడి ఆచూకీకి సంబంధించిన సమాచారం అందించిన షేక్ సద్దాంను ఎస్పీ అభినందించి ప్రశంసించారు.

# కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి దోపిడీ కేసు ఛేదన -- నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

**–బాధితుడి నుండి నగదు మరియు ఆన్‌లైన్ బదిలీ ద్వారా సొమ్ము దోపిడీ**

**–నిందితుడి నుండి పల్సర్ బైక్, కత్తి మరియు నగదు స్వాధీనం**

**–కేసును వేగంగా ఛేదించిన కామారెడ్డి పోలీస్ బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ**

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4: వివరాలు వెల్లడించిన కామారెడ్డి ఏఎస్పి బి చైతన్య రెడ్డి ఐపిఎస్ కామారెడ్డి పట్టణ పరిధిలో జరిగిన అర్ధరాత్రి దోపిడీ ఘటనను పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కామారెడ్డి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ, రామారెడ్డి రోడ్ సమీపంలోని చర్చి వద్ద 01.04.2026 అర్ధరాత్రి సమయంలో ఈ దోపిడీ జరిగింది.తేదీ: 01.04.2026 నాడు అర్ధరాత్రి సమయంలో ఫిర్యాదుదారుడు గోలీ సుధీష్ కుమార్ (19 సంవత్సరాలు), విద్యార్థి, తన స్నేహితుడిని వదిలి తిరిగి వెళుతుండగా, ఒక వ్యక్తి బైక్‌పై వచ్చి అతన్ని అడ్డగించి కత్తితో బెదిరించి రూ. 2,000/- నగదు దోచుకున్నాడు. అదేవిధంగా ఫోన్ పే ద్వారా రూ. 8,000/- బలవంతంగా ట్రాన్స్ఫర్ చేయించుకుని అక్కడి నుండి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర,




ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, ఏ ఎస్ పి బి. చైతన్య రెడ్డి కామారెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, సీసీ కెమెరా ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు మరియు విచారణ ద్వారా నిందితుడిని గుర్తించారు. ఈరోజు (04.04.2026) నమ్మదగిన సమాచారం మేరకు కామారెడ్డి గంజిలో నిందితుడిని పట్టుకొని విచారించగా, అతను తన నేరాన్ని ఒప్పుకున్నాడు.

సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముందుగా ప్రణాళిక వేసుకుని అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా వెళ్తున్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపాడు. నిందితుడి వివరాలు: శివరాత్రి నవీన్ ం/శీ బుజ్జయ్య, వయస్సు: 25 సం:,నివాసం: ఇంద్రానగర్ కాలనీ, కామారెడ్డి. స్వాధీనం చేసిన వస్తువులు: 1.పల్సర్ 2. స్టీల్ కత్తి 3. రియల్ మీ మొబైల్ ఫోన్ 4. రూ. 8,000/- నగదుఈ కేసును సమర్ధవంతంగా ఛేదించిన కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీ బి. నరహరి , ఎ ఎస్సై రంగా రావు , పి సి ఎస్ కమలాకర్, రాజు, సంపత్ లను జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ అభినందించారు పి ఆర్ ఓ (పోలీస్ శాఖ -- కామారెడ్డి)

# మక్కలకు మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటున్న కేంద్రం

## రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు కొని 10 వేల కోట్ల నష్టాల్లో ఉంది మొక్క జొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 04 : కేంద్ర ప్రభుత్వం మక్కలకు మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొని 10 వేల కోట్ల నష్టాల్లో ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జగిత్యాల వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందిగా ఉన్నా.. అన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 46 వేల ఎకరాల్లో, నియోజకవర్గం 14 వేల ఎకరాల్లో రైతులు మొక్క జొన్న పంట సాగు చేశారని, రైతులకు ఇబ్బంది లేకుండా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరగానే, సానుకూలంగా స్పందించి మక్కల కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయటం జరిగిందన్నారు. కేంద్రం మద్దతు ధర 2400 గా పెట్టినా కేంద్రం మక్కలు కొనుగోలు చేయటం లేదని, మొక్కజొన్న పంట కేంద్రం కొనుగోలు చేసి, మద్దతు ధర





అందజేయాలన్నారు. తెలంగాణ మార్క్ ఫెడ్ 10 వేల కోట్ల నష్టాల్లో ఉందన్నారు. రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతులు ఒకే రకమైన వరి లాంటి పంట కాకుండా ఇతర పంటల సాగుపై మొగ్గు చూపాలని కోరారు. ఆయిల్ ఫామ్ పంట సాగుతో లాభదాయకం అని, టన్నుకు 23 వేలతో రైతుకు లాభం కలుగుతుందని అన్నారు. అంతర్ పంటగా కోకో పిట్ కూడా వేసుకోవచ్చని, ఫామ్ ఆయిల్ పంట సాగుతో ఫామ్ ఆయిల్ ధర నేడు బంగారంలా ఉందని, ప్రపంచ మార్కెట్ లో రూపాయి విలువ తగ్గిందని, మన దేశంలో 01 లక్ష కోట్ల ఆయిల్ దిగుమతులు జరుగుతున్నాయని తెలిపారు. రైతులు దేశానికి వెన్నెముక అని, ఇతర పంటల సాగుపై రైతులు ఆలోచన చేయాలని దేశంపై దిగుమతుల భారం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఏఎంసీ ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ ఏఎంసీ ఛైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి, మార్కెటింగ్ ఏడి ప్రకాష్, డిఏవో భాస్కర్, మార్క్ ఫెడ్ డీఎం హబీబ్ ఎమ్మార్వో రామ్మోహన్, ఏఎంసీ వైస్ చైర్మన్ సయ్యద్ అఖిల్, చిక్కులభూమయ్య, మహేశ్వర్ రావు, బాలే శంకర్, సురేందర్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బడికి డుమ్మా కొడుతున్న టీచర్లు బడిలో విద్యార్థులు- బడిబయట టీచర్లు

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4, కామారెడ్డి జిల్లా కేంద్రంలో తరచుగా పాఠశాలకు వెళ్లే టీచర్లు దుమ్మాలు కొడుతూ బడిబాయటే తిరుగుతున్నారు. వారి స్వంత పనులు చేసుకుంటూ పాఠశాల పని సమయాల్లో దుమ్మాలు కొడుతూ పిల్లల చదువుకు ఎగనామం పెడుతున్నారు. ఒకపక్క జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లాలో ఎఫ్ఆర్ఎస్ ను మొదలుపెట్టి ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించాలని చెబుతుంటే మరోపక్క ఇలాంటి టీచర్లు కలెక్టర్ ను, విద్యాశాఖ అధికారిని సైతం పెడ చెవిన పెట్టి తిరుగుతుండడం కొసమెరుపు. వీరికి విద్యాశాఖలోని ఎంఈఓలు, యూనియన్ లీడర్లు, పై అధికారులు సహకరిస్తుండడం గమనార్హం. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పంచముఖి హనుమాన్ గుడి వద్ద గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తరచుగా దుమ్మాలు కొడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉర్దూ మీడియం పిల్లలు అతి తక్కువగా ఉంటారు. వారికి కనీసం పాటలు చెప్పడానికి టీచర్లు మొగ్గు చూపడం లేదు. ఈ పాఠశాలలో మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులు ఉండగా, శనివారం రోజున ప్రధానోపాధ్యాయుడు, మరొక ఉపాధ్యాయుడు లీవ్ లో ఉన్నారు. ఉన్న ముగ్గురు ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సింది పోయి దానిలో రాథోడ్ శంకర్ అనే ఉపాధ్యాయుడు బయట తన సొంత ఇంటి పనులపై తిరుగుతూ విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తున్నాడు. ఇప్పటికే చాలాసార్లు పాఠశాల పనివేళలో బయట తిరుగుతూ ఉపాధ్యాయులకే తలనొప్పి తీసుకొచ్చారని ప్రధానోపాధ్యాయుడు చరవాణిలో అన్నారు. బయటికి వెళ్లేటప్పుడు కనీసం మినిట్ బుక్ లో ఏ పని కోసం వెళ్తున్నామో రాసి వెళ్లడం ఉపాధ్యాయుల విధి. కానీ మినట్ బుక్ లో ఏమి రాయకుండానే బయట తిరిగి వచ్చి ఉపాధ్యాయులనే బెదిరిస్తుండడం గమనార్హం. ఆ సమయంలో బయట ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహించాలి అని మిగతా టీచర్లు అనడం గమనార్హం. జిల్లా కేంద్రంలోని నడిబొడ్డున ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే గ్రామాలలో ఏ విధంగా ఉందో చెప్పనక్కర్లేదు. ఉదయం ఎఫ్ఆర్ఎస్ లో (ఫేస్ రికగ్నైజేషన్ సిస్టంలో) హాజరు నమోదు చేసుకుని బయటకు వెళ్లి సాయంత్రం వచ్చి లాగౌట్ అవుతున్నారు. కొందరు ఉపాధ్యాయులు చేసే ఇలాంటి చేష్టలకు ఉపాధ్యాయ లోకానికి చెడ్డ పేరు వస్తుండడం శోచనీయం. ప్రభుత్వ పాఠశాలను నమ్మి విద్యార్థులను పంపిస్తే విద్యార్థులకు పాఠాలు చెప్పడం పోయి, విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తూ, లక్షల్లో జీతాలు తీసుకుంటూ ఉండే ఇలాంటి ఉపాధ్యాయులపై కలెక్టర్, విద్యాధికారి కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.




# ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి పల్లకీ సేవ భక్తులకు అన్నదానం చేసిన లక్కీరెడ్డి వెంకట్ రెడ్డి



తెలంగాణ కెరటం ప్రజా ప్రతినిధి ఏప్రిల్ 04:షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణానికి చెందిన లక్కిరెడ్డి వెంకటరెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన లక్కిరెడ్డి వెంకటరెడ్డి ని పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పట్టణానికి చెందిన త్రిశూల్ రెడ్డి, గౌతమి దంపతులు దేవాలయ అభివృద్ధికి 1000 రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, బాలనగర్ అనంతరెడ్డి, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, కే వీరేంద్ర చారి, లక్ష్మారెడ్డి, యాదగిరి, తులసి రామ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల వద్దకే పోలీసుల సేవలు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 4): జిల్లావ్యాప్తంగా ఉన్న బాధితులకు తక్షణ న్యాయం అందించే దిశగా అనైసెట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కొత్త విధానం ద్వారా బాధితుల పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోలీసులు స్వయంగా వారి వద్దకు వెళ్లి సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని వెల్లడించారు. రాష్ట్ర డిజిపి షుగర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నాగర్కర్నూల్ జిల్లా అంతట అమలు చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు ప్రమాదం లేదా నేరం జరిగిన వెంటనే డైల్ 100, 112, లేదా సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం అందిస్తే పోలీసులు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బాధితుల స్వయంగా పోలీస్ స్టేషన్కు వెళ్లలేని స్థితిలో ఉన్న వారికి సౌకర్యవంతమైన సేవలు అందించడం ఫోన్ కాల్ లేదా సోషల్ మీడియా ద్వారా వాట్సాప్ ద్వారా కూడా సమాచారం అందించి ఫిర్యాదు నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని మూగ, చెవిటి, దృష్టిలోపం, ఉన్న వ్యక్తులు ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేక అధికారులను కూడా పంపించి వారి సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పర్శ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు సేవలు మరింత వేగవంతంగా పారదర్శకంగా మారి ప్రజలకు చేరువ అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## నల్లమల్ల అడవి ప్రాంతంలో మంటలు మంటలు అదుపు అధికారుల చర్యలు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 4): నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ నల్లమల్ల అడవి లో అనుమానాస్పదంగా చెలరేగిన అగ్ని ప్రమాదాన్ని అటవీశాఖ అధికారులు వేగంగా అదుపులోకి తెస్తున్నారు. డివిజనల్ ఫారెస్ట్ అధికారి రామ్మూర్తి స్వయంగా ఫైర్ టీం తో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పడం విశేషం అడవుల్లో మంటలు పెట్టడం తీవ్రమైన నేరమని దోస్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారుల స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అటవీ సంరక్షణకు సహకరించాలని కోరారు.

## దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేస్తాం ఆర్డిటి సంస్థ



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 4): దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేస్తామని ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ నాగరాజు అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో శనివారం ఆర్డిటి ఆధ్వర్యంలో దివ్యాంగులతో నిర్వహించిన సమావేశంలో ఆర్డిటి రిజినల్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న దివ్యాంగులకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని, వారికి మౌలిక వసతుల నిర్మాణం, ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి అప్పు రూపంలో ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఎందుకు సంబంధించిన దివ్యాంగులు సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రసూల్ చెరువులో అరుదైన దువ్వెన బాతుల సందడి




తెలంగాణ కెరటం నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 4): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధి లోని రసూల్ చెరువులో అరుదుగా కనిపించే దువ్వెన జాతికి చెందిన బాతులు సందడి చేస్తున్నాయి. ముక్కుపై ముద్దతో ప్రత్యేక గుర్తింపుతో కనిపించే కనిపించే ఈ పక్షి సాధారణంగా కుంటలు, చెరువులు, నదుల వద్ద సంచరిస్తూ క్రిమి కీటకాలను, విత్తనాలను, చిన్ని పాటీ చేపలను, ఆహారంగా తీసుకుంటూ జీవించే ఈ పక్షి దర్శనం జీవవైవిద్యానికి సంకేతంగా భావిస్తున్నారు. రసూల్ చెరువు పరిసరాలు వన్యప్రాణులకు అనుకూలంగా ఉన్నట్లు ఆటవి శాఖ అధికారులు తెలిపారు.

## నల్లమల్ల అడవిలో అగ్నిజ్వాలలో అర్ధరాత్రి అగ్నికి ఆహుతి అవుతున్న ఫారెస్ట్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 4): నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం నల్లమల ఆటోబయెా ప్రాంతంలోని ఫరహాబాద్ ప్రధాన రహదారి కి సమీపంలో గల అడవిలో అగ్నిజ్వాలలో రేగుతున్నాయి. ప్రధాన రహదారి సమీపంలో కిలోమీటర్ పొడవున అడవి అగ్నికి ఆహుతి అయింది. మంటలను ఆర్పేందుకు అటవీశాఖ సిబ్బంది తమ వంతు ప్రయత్నం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు చర్యలు మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్



తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 4 రాబోవు రబి సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ముందస్తు చర్యలు తీసుకున్నట్టు మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తెలిపారు శనివారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మార్కెట్ యార్డ్ ను తహసిల్దార్ ఆనంద్ కుమార్ తో కలిసి పరిశీలించిన ఏం సి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ రైతులు ఎవరు ముందస్తుగా ప్లేసును బ్లాక్ చేయకూడదన్నారు ధాన్యం కోసిన వెంటనే నేరుగా కొనుగోలు సెంటర్లో కు తీసుకువచ్చి కుప్పలు పోసిన వెంటనే టోకెన్ పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓరగల శ్రీనివాస్ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్ లింగంపల్లి మహేష్ నాయకులు వంశీధర్ రావు ఆర్ఐ శ్రీనివాస్ జిపిఓ సల్మాన్ ఖాన్ ఫ్యాక్స్ సీఈఓ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు

## ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు -జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4: ఎల్లారెడ్డి మండలం, అన్నసాగర్ ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల (షజ్) మహిళలతో పరస్పరంగా చర్చించి, వరి కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్య సూచనలు చేశారు.ట్యాబ్ ఎంట్రీలను నిర్దిష్ట సమయానికి నమోదు చేయాలి.ప్రభుత్వం నిర్దేశించిన అన్ని ఫాక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి.టార్పాలిన్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను సక్రమంగా నిర్వహించాలి.వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఎల్లారెడ్డి ఆర్ డి ఓ , డీసీసో, డీసీ ఓ, డీమక్స్, రెవెన్యూ శాఖ అధికారులు, ఐకేపీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## యెల్లారెడ్డి పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ను సందర్శించిన -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ యెల్లారెడ్డి పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో నిర్వహణ, పలు రికార్డులు, విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు.అలాగే, గతంలో హాస్టల్లో త్రాగునీటి సమస్య ఉన్న నేపథ్యంలో రూ. 2.00 లక్షల వ్యయంతో బోర్వెల్, పంప్సెట్ ఏర్పాటు చేసిన విషయాన్ని అధికారులు వివరించారు. ప్రస్తుతం త్రాగునీటి సౌకర్యం, భోజన ఏర్పాట్లు తదితర అంశాలపై కలెక్టర్ విద్యార్థులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంఆర్ఓ, ఎంపీడీవో, కమిషనర్, రీజినల్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల పార్టీ, సిపిఐ పార్టీకి చేయూతనివ్వండి

**మారేడు శివశంకర్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 4): నాగర్ కర్నూల్ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ మున్నూరు కాపు ఫంక్షన్ హాల్, లహరి గార్డెన్ బ్యాక్ సైడ్ రాఘవేంద్ర కాలనీ ఇంటింటికి సిపిఐ,ప్రజల వద్దకు సిపిఐ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారడు శివశంకర్ అన్నారు, అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేస్తున్న సిపిఐ పార్టీ నిర్మాణానికి తోడ్పాటు ఇవ్వాలని, రైతులు కార్మికులు మహిళలు విద్యార్థులు యువజనలు తదితర ప్రజాసంఘాల నిర్మించి వ్యక్తి చాకిరి నిర్మూలనకు కార్మికులు కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి సిపిఐ పార్టీ పోరాటాలను కొనసాగించిందని ఆయన అన్నారు, గల్లి నుంచి ఢిల్లీ వరకు జరిగే ఇంటింటికి సిపిఐ ప్రజల వద్ద సిపిఐ ప్రోగ్రాంను విజయవంతం చేసి ప్రజలు మద్దతు కూడగట్టుతామని ముందు తరాల భవిష్యత్తు కోసం పార్టీని పటిష్టంగా చేసుకోవడమే ముందున్న లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాగర్ కర్నూల్ టౌను సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, కొట్ర శేఖర్, గొర్ల సత్యం, ఈర్ల హుస్సేన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు,

## వరి కొనుగోలు కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4:వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన కీలక చర్యలు చేపడుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం సివిల్ సప్లయ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 08468-220051 అనే కంట్రోల్ రూమ్ నంబర్ను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రైతులు తమకు ఎదురయ్యే సమస్యలు, సందేహాలు, కొనుగోలు సంబంధిత వివరాల కోసం ఈ నంబర్ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.వరి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, వేగం, సమర్థతను పెంచేందుకు ఈ కంట్రోల్ రూమ్ ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డి యం శ్రీకాంత్, డీసీ ఓ రామ్మోహన్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల రక్షణ మన బాధ్యత (పోక్సో )అవగాహన




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4: 1. గుర్తుంచుకోండి: 18 ఏళ్ల లోపు పిల్లలపై జరిగే ఎలాంటి లైంగిక వేధింపులైన పోక్సో చట్టం కింద తీవ్రమైన నేరాలు ఇందులో నిందితుడికి ఉరిశిక్ష పడే అవకాశం కూడా ఉంది 2. అన్యాయం ఎలా జరుగుతుంది తెలిసినవారే చాక్లెట్లు డబ్బులు ఆశ చూపి తప్పుగా తాకడం భయపెట్టి లొంగ తీసుకోవడం 3. పిల్లలలో మార్పులు గమనించండి: అకస్మాత్తుగా భయపడం లేదా ఒంటరిగా ఉండటం 4. ఎవరినైనా చూసి భయంతో వనిగిపోవడం 5. సరిగ్గా నిద్ర లేకపోవడం ప్రవర్తనలో మార్పు రావడం 6. మనమేం చేయాలి పిల్లలకు గుడ్ టచ్- బ్యాడ్ టచ్ ( మంచి స్పర్శ- చెడుస్పర్శ) గురించి నేర్పించండి.నీకు ఏ కష్టం వచ్చినా మాకు చెప్పు మేము నీకు తోడుంటామని పిల్లలకు భరోసా ఇవ్వండి.పిల్లల మొబైల్ వాడకంపై ఒక కన్నేసి ఉంచండి. ఒక కమ్యూనిటీ మీడియేషన్ సభ్యునిగా నేను చెప్పేది ఒకటే మన పిల్లల రక్షణ మన చేతులైన ఉంది ఏదైనా ఆపద వస్తే భయపడకుండా పోలీసులకు లేదా1098 ఫోన్ చేయండి. ఇట్లు మీ ఎర్రోళ్ల నరేష్ న్యాయవాది మరియు సామాజికవేత్త కామారెడ్డి

## కరీంనగర్,చొప్పదండి,బి.లే.ఏ అసెంబ్లీ కోఆర్డినేటర్ గా నియమితులైన

**- టి.పి. సి.సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసిన రిటైర్డ్ పోలీస్ ఉద్యోగులు**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4: కామారెడ్డి పట్టణ కేంద్రంలోని టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారి నివాసంలో రిటైర్డ్ ఎస్సై పోలీస్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది వారు మాట్లాడుతూ, కరీంనగర్ చొప్పదండి గా, నియమితులైనందుకు చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పోలీస్ రిటైర్డ్ ఎస్సై ఉద్యోగుల అధ్యక్షులు, లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మజార్, హల్తర్, సాయన్న, మజార్, ఆనంద్ రావు, గాంధీ గౌడ్, మధుసూదన్ గౌడ్, కోనారెడ్డి, రాంగోపాల్ గౌడ్, రమేష్. రాంగోపాల్ గౌడ్, లక్ష్మణ్, రాఘవులు, వీరయ్య, రామచంద్రం, ఇదాయత్ అలీ, ఉన్నారు.

## రబీ యాసంగి 2025-26 వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4: రబీ యాసంగి 2025-26 సీజన్కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుండి వరి ధాన్యాన్ని సమర్థవంతంగా కొనుగోలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలను ముందస్తుగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (యం ఎస్ పి) ప్రకారం: గ్రేడ్-1 వరికి క్వింటాలుకు రూ. 2389సాధారణ రకం వరికి క్వింటాలుకు రూ. 2369అని తెలియజేశారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, వేగం కోసం ఫ్యాక్స్, ఐకేపీ సిబ్బంది, ఇతర సంబంధిత సిబ్బందికి ప్రోక్యూర్మెంట్ యాప్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు యాప్ వినియోగం, నమోదు విధానం, ధాన్యం రికార్డింగ్, చెల్లింపుల ప్రక్రియలపై వివరమైన శిక్షణ పొందారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తగిన సదుపాయాలు కల్పించాలని, ధాన్యం తూకం, నిల్వ, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చూడాలని, ముఖ్యంగా ఎండాకాలం దృష్ట్యా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ఐకేపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఐ హెచ్ ఎఫ్ డబ్ల్యూ నూతన గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన బాల్కొండ కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 4 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , గున్నాల వెంకటేష్ గౌడ్ శనివారం రోజు జిల్లా కేంద్రం లో ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ సంస్థ ఐ హెచ్ ఎఫ్ డబ్ల్యు గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కవితా రెడ్డి ని జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆరేపల్లి నాగేంద్రబాబుతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశాము. ఈ సందర్భంగా డాక్టర్ కవితా రెడ్డిని పువ్వుల మొక్క మరియు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య సంక్షేమం దిశగా దృఢ సంకల్పంతో పనిచేసి, ఆరోగ్య రంగాన్ని మరింత అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు.

## సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్ విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి - కల్వకుర్తి డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి




తెలంగాణ కెరటంకల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 04 కల్వకుర్తి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ డిపార్ట్మెంట్లో ప్రవేశపెట్టిన అటువంటి"సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్" విధానాన్ని ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కల్వకుర్తి డిఎస్పి సాయిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్లో ఈ కొత్త విధానాన్ని ఎవరైనా బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్కు రాకుండా వాళ్లకు నచ్చిన ప్రదేశంలో,లేదా వారిఇంటి వద్ద నుంచి ఫిర్యాదు ఇవ్వడానికి పోలీసువారిని కోరితే,పోలీసు అధికారులు బాధితుల వద్దకు వెళ్లి ఆ ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి,ఫిర్యాదుదారులకు ఉచితంగా ఎఫ్ ఐ ఆర్ కాపీను ఇవ్వడం జరుగుతుంది.బాధితులపై లైంగిక దాడులు కానీ,హత్యలు,దాడి చేయడం,చిన్న పిల్లలపై,మహిళలపై జరిగే నేరాలు,అట్రాసిటీ కేసులు గురించి, వికలాంగులు,మహిళలు,చిన్నపిల్లలు ఎవరైనా నేరం గురించి పోలీస్ స్టేషన్ కి రాలేని వారు 100కు డయల్ చేసినచో పోలీసు అధికారులు మీ ఇంటి వద్దకు వచ్చి ఫిర్యాదు స్వీకరించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది.జనవరి నెల నుంచి ఇప్పటి వరకు కల్వకుర్తి డివిజన్ పరిధిలో 5 కేసులు బాధితుల ఇంటికి వెళ్లి పిర్యాదు స్వీకరించి కేసులు నమోదు చేయడం జరిగింది.కాబట్టి ఈ కొత్త విధానాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలని కల్వకుర్తి డిఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాకుతెలియజేయడం జరిగింది.

## కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ముకురాల తిరుపతి రెడ్డిని నియమించాలి



తెలంగాణ కెరటం కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 04 కల్వకుర్తి మండలంలో ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ కమిటీలు అందరికీ తెలిసిన విషయమే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బెక్కెర బాల్ రెడ్డినీ ప్రకటించినందుకు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ముకురాల తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఆయన వెంట ఉన్న కిసాన్ సెల్ మండల వివిధ గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేస్తున్నటువంటి ముకురాల తిరుపతిరెడ్డి నీ కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించాలని ఆయా గ్రామాల ప్రజలు రైతులు కిసాన్ సెల్ గ్రామ కమిటీల నాయకులు కోరారు.శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం ఒక సైనికులు లాగా పని చేస్తున్నటువంటి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి నీ అధిష్టానం గుర్తించి కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా నియమిస్తే మును ముందు కూడా పార్టీ కోసం తన సేవలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అభిమానులు తెలిపారు.ఆయన గత ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తూ 6గ్యారంటీల సంక్షేమ పథకాలపై ప్రతి గ్రామంలో తిరుగుతూ కిసాన్ సెల్ గ్రామ కమిటీలు వేస్తూ.రైతులను ప్రోత్సహిస్తూ.ప్రతి గ్రామంలో ఉండే కార్యకర్తలకు ధైర్యం కల్పిస్తూ.కాంగ్రెస్ పార్టీ పైన కార్యకర్తలకు అవగాహన తెలియపరుస్తూ.పార్టీ కోసం పని చేశారని ఆయా గ్రామాలకు చెందిన కిసాన్ సెల్ కమిటీల రైతులు ఈ సందర్భంగా తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇప్పటికైనా తిరుపతిరెడ్డి.చేస్తున్నటువంటి సేవలు గుర్తించి.కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పదవి ఇవ్వాల.

## తాడూరు పిఏసిఎస్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 4): నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండల కేంద్రంలో గల పిఏసిఎస్ లో శనివారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు మార్కెట్ సౌకర్యాలు కల్పిస్తూ వారి పంటకు సరైన ధర అందించాలని లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎలాంటి మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా తమ ఉత్పత్తిని విక్రయించుకోవచ్చునని అన్నారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు, అధికారులు హాజరై విజయవంతంగా నిర్వహించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని అర్హులైన ప్రతి పేదవాడికి గృహ సదుపాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సదాశివపేటలో భక్తి చిహ్నంగా 54 అడుగుల భారీ ఆజనేయ విగ్రహం అభయాంజనేయస్వామి భక్తాంజనేయస్వామి ఆలయ నిర్మాణ ప్రధాన గడప పూజ





**సదాశివపేట** తెలంగాణ కెరటం:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో భక్త చిహ్నంగా 54 అడుగుల భారీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం గడప పూజకా ర్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు సదాశివపేట పట్టణంలో ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంచేలా 54 అడుగుల భారీ ఆజనేయ స్వామి విగ్రహంతో పాటు శ్రీఅభయాంజనేయస్వామి భక్తాంజనేయస్వామి ఆలయం నిర్మాణ పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో వేగవంతంగా కొనసాగిస్తున్నారు.ఎల్ ఈ మహత్తర నిర్మాణం భక్తులకు విశేష ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుంది.హిందూ ధార్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ ఆలయం సదాశివపేట పట్టణానికి ఒక ప్రత్యేక గుర్తింపుగా మారబోతోందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 54 అడుగుల ఎత్తైన ఆజనేయ స్వామి విగ్రహం పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంత భక్తులను కూడా ఆకర్షించనుంది. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూభక్తి ధర్మం సేవ అనే మూడు విలువలను సమాజంలో మరింత బలపరచాలనే ఉద్దేశంతో ఈ ఆలయ నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక శాంతి కలిగించే పుణ్యక్షేత్రంగా ఈ దేవాలయం నిలవాలి" అని తెలిపారు అభయాంజ నేయస్వామి, భక్తాంజనేయస్వామి ఆశీస్సులతో ఈ ఆలయం నిర్మాణం కొద్ది నేలల్లోనే పూర్తవుతుందని అన్నారు. తర్వాత భక్తులకు నిత్య పూజలు, ప్రత్యేక ఉత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకులు పులిమామిడి రాజు వెల్లడించారు.మెదక్ జిల్లాలోనే ఇంతటి భారీ స్థాయిలో ఆజనేయస్వామి విగ్రహ నిర్మాణం జరగడం పట్ల భక్తులు, యువత, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ ఆలయం సదాశివపేటకు ఆధ్యాత్మిక కీర్తి తీసుకురాబోయే కేంద్రంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. రానున్న రోజుల్లో ఈ ఆలయాన్ని పర్యాటాక కేంద్రంగా తీర్చి దిద్దుతానని పులివామిడి రాజు అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో తన సతీమణి పులిమామిడి మమత, మాధవి, మనోజ్, మిత్రులు పవన్ బజాజ్, దీపక్ బజాజ్, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, చోటు, గుణాకర్, అఖిల్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## డా,, ఏ ఎస్ రావు నాగర్ లో విత్రీ- వీముజికల్ వెల్ నెస్ వింగ్ ప్రారంభించినా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..---పాల్గొన్నా సోమశేఖర్ రెడ్డి, కొత్తా రామారావు..





**కాప్రా మండలం**తెలంగాణ కెరటం:మేడ్చల్ జిల్లా కాప్ర మండలం డా,, ఏ ఎస్ రావు నాగర్ లో వి త్రీ వి మ్యూజికల్ వెల్ నెస్ వింగ్ ను స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమనికి సీనియర్ నాయకులు సోమశేఖర్ రెడ్డి,కొత్త రామారావు, బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఆధునిక వైద్య సదుపాయాలతో పాటు వెల్‌నెస్ సేవలు అందించే ఇలాంటి కేంద్రాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు.( వీత్రీ- వి మ్యూజికల్ వెల్నెస్ వింగ్) ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , ప్రభుదాస్ బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, రహీం, బి అర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో భారీగా నకిలీ పత్తి విత్తనాల రవాణాను అడ్డుకున్న పోలీసులు

**కుత్బుల్లాపూర్** తెలంగాణ కెరటం: కుత్బుల్లాపూర్ డిసిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి కోటిరెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో కుత్బుల్లాపూర్ ఎస్ ఓ టీ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో భారీగా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు గుర్తించారు.డిసిపీ తెలిపిన వివరాల ప్రకారం...మొత్తం 3000 కేజీల నకిలీ పత్తి విత్తనాలుసుమారు 30 లక్షల రూపాయల విలువఅదనంగా 8 లక్షల విలువైన బొలెరో వాహనం స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ నకిలీ విత్తనాలను కర్నూలు నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, విత్తనాల సరఫరా చేస్తున్న మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రైతులను మోసం చేసే ఇలాంటి నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచిస్తున్నారు. బైట్ : కోటిరెడ్డి, కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి.

## సైనిక్ పూరి సాయి పూరి లో కల (విఎంఆర్) చిత్రకూట్ హై స్కూల్ అన్వేల్ డే సెలబ్రేషన్స్.. పాల్గొన్న ఎమ్మెల్యే బండారి..



**ఉప్పల్ నియోజకవర్గం** తెలంగాణ కెరటం: మేడ్చల్ జిల్లా సైనిక పూరి సాయి పూరి చిత్రా కుట్ హై స్కూల్ అన్వేల్ డే లో పాల్గొన్నా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్కూల్ టైం నుండే పిల్లలు చదువు ఒక్కటే కాకుండా ఇతర యాక్టివిటీస్ లో భాగం కావాలని దాని ద్వారా పిల్లలు చురుక్కు గా మరియు మానసికంగా దృఢంగా ఉ ంటారని తెలిపారు. చిత్రా కుట్ హై స్కూల్ యాజమాన్యన్నీ లక్ష్మారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఎస్. ఎ. రహీమ్ మరియు స్కూల్ కరస్పాండెంట్ వర్కటి మల్లికార్జున్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ వాసవి తదితరులు పాల్గొన్నారు.



## నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల రాజు ను సన్మానించినా కాంగ్రెస్ నాయకులు..



**కాప్రా మండలం** తెలంగాణ కెరటం:మేడ్చల్ జిల్లా కాప్ర మండలం డాక్టర్ ఏ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల రాజు కి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భముగా పాకాల రాజు ,ని కలసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసినా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజీజ్ , విట్టల్ నాయక్ మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, టిల్లు యాదవ్ ,బాజీ బాషా, లింగం, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## సిపిఐ పోరాటాలను ప్రజలకు తెలియచేయ్యడమే లక్ష్యం సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్** తెలంగాణ కెరటం: సిపిఐ పార్టీ చేసిన పోరాటాలను సాధించిన విజయాలను రాబోవు రోజుల్లో ప్రజల కోసం చేయాల్సిన పనులను తెలియజేయడానికి సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నేడు జగద్గిరిగుట్ట ప్రాంతంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ సందర్భంగా సిపిఐ పార్టీ పోరాటం ఫలితంగానే జగద్గిరిగుట్టలో పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పరచుకొని జీవించారని అది నేడు ఒక గొప్ప పేరు ప్రఖ్యాతలను సంపాదించుకోవడానికి కారణం సిపిఐ పార్టీని అని అన్నారు. నేడు జగద్గిరిగుట్టలో నివాసం ఏర్పరచుకున్న కొత్తవారికి జగద్గిరిగుట్ట ఎలా ఏర్పడింది అనే చరిత్ర తెలియదని ఆ చరిత్ర తెలియజేయడానికి మరియు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బస్తి దావకాన కోసం, ప్రభుత్వ మెడికల్ కాలేజీ కోసం, రోడ్డు వెడల్పు కోసం, శ్రీనివాస్ నగర్ కమ్యూనిటీ హాల్ రక్షణ కోసం, పరికిచెరువు పరిరక్షణ కోసం, జగద్గిరిగుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల పరిరక్షణ కోసం పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిందని అన్నారు.అదేవిధంగా రాబోవు రోజుల్లో బస్ డిపో ఏర్పాటు కోసం, ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కోసం, క్రీడా మైదానం కోసం పోరాటాలు నిర్వహిస్తారని వీటిని తెలియజేయడానికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ప్రజలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరసింహారెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు యువజన సమైక్య కార్యదర్శి వెంకటేష్, శాఖా కార్యదర్శులు సహదేవరెడ్డి, వీరస్వామి, కొండయ్య, కె వెంకటేష్ సిపిఐ నాయకులు సత్యనారాయణ, రాజు, ఇమామ్, సామెల్, రామ్ రెడ్డి, బాలరాజు, రామచంద్రారెడ్డి, వెంకటాచారి, బిక్షపతి, సంతోష్, నరసింహ, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం -- బీజేపీ తీవ్ర ఆగ్రహం

### మాజీ ఎమ్మెల్యే పై చేసినా వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి. బీజేపీ నాయకుల హెచ్చరిక



**కాప్రా మండలం** తెలంగాణ కెరటం: మేడ్చల్ జిల్లా కాప్రా మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్ రావు నగర్ మరియు కాప్రా డివిజన్ల సంయుక్త ఆధ్వర్యంలో నేతాజీ నగర్ చౌరస్తా వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, వెంటనే వాటిని ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయకులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు.అలాగే కేంద్ర నిధులతో నిర్మాణంలో ఉన్న ఉప్పల్--నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ వంటి అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకూడదని హెచ్చరించారు. అభివృద్ధి అంశాలపై రాజకీయాలు మానుకుని ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి అంబటి వెంకటాచలం, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షురాలు శ్రీమతి తుమ్మల సంధ్య నర్సిరెడ్డి కాప్రా డివిజన్ అధ్యక్షుడు శాంతి కిరణ్, ఉపాధ్యక్షులు సోమేశ్ నాయుడు, రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శులు ఉమా శ్రీధర్, సిద్దూరి సంపత్ రావు మరియు సీనియర్ నాయకులు రోహిన్, మల్లేష్ గౌడ్, రజినీకాంత్ రెడ్డి విభాకరం, రణం సిద్దేశ్వర్, మురళీ దేవా గౌడ్, సి భాగ్యలక్ష్మి, బి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఘట్కేసర్ సర్కిల్ లో ఏప్రిల్ నెలలో ఆస్తిపన్ను చెల్లింపులపై 5రాయితీ . డి సి వాణి రెడ్డి..





**ఘట్కేసర్** తెలంగాణ కెరటం:శనివారం మల్కాజ్గిరి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో గల ఘటకేసర్ సర్కిల్ యందు ప్రభుత్వం అందిస్తున్న ఆస్తి పన్నుపై 5% ఎర్లీ బర్డ్ రాయితీ పై అవగాహన సమావేశము నిర్వహించబడింది. ఘట్కేసర్ మరియు ఎదులాబాద్ డివిజన్లలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపులపై ఈ సమావేశంలో ముందస్తుగా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించే పౌరులకు ప్రభుత్వం అందిస్తున్న 5% ఎర్లీ బర్డ్ రాయితీ గురించి వివరంగా తెలియజేశారు. ఎ. వాణి డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ, నిర్ణీత గడువు 01/ ఏప్రిల్/2026 నుండి30/ ఏప్రిల్/2026 లోపు ట్యాక్స్ చెల్లించడం ద్వారా పౌరులు ఈ 5% రాయితీ ప్రయోజనాన్ని పొందవచ్చని సూచించారు. అలాగే, సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధికి తోడ్పడవచ్చని తెలిపారు మరియు కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పౌరులు తమ ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని డిప్యూటీ కమిషనర్ తెలిపారు .అలాగే వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని డిప్యూటీ కమిషనర్ గారు తెలిపారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, తమ కాలనీల్లోని వారికీ ఈ సమాచారం చేరవేసి, అందరూ రాయితీ ప్రయోజనాన్ని పొందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అసోసియేషన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ పట్టణంలో డీలర్ షాపులు,గ్యాస్ ఏజెన్సీలు తనిఖీ జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానందం



**మెదక్:** తెలంగాణ కెరటం:వదంతులు నమ్మొద్దు – గ్యాస్ ఇంధనం సరఫరాపై మెదక్ జిల్లా ప్రజలకు జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ భరోసా కల్పించారు.మెదక్ జిల్లాలో ఎటువంటి గ్యాస్,ఇంధనం కొరత లేదు అని స్పష్టం చేశారు.మెదక్ జిల్లాలో పలు హోటళు ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83 మంది మీద క్రిమినల్ కేసులుఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 9391942254 ను సంప్రదించవచ్చు.మెదక్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల ఇంధనం సరఫరా విష యంలో కూడా ఎక్కడా కొరత లేదని,బుకింగ్ చేసుకున్న వారికి యధావిధిగా డెలివరీ జరుగుతుందని వదంతులు నమ్మవద్దని డి సి ఎస్ ఓ, మెదక్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని జిల్లా పౌరసర ఫరాల అధికారి నిత్యానంద్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా డి సి ఎస్ ఓ.మాట్లాడుతూ,జిల్లాలో ఎల్పిజి గ్యాస్ సరఫరా కూడా సమృద్ధిగా ఉందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సగటున 2300 సిలిండర్లు బుక్ అవుతుండగా,వాటికి 100 శాతం డెలివరీ జరుగు తోందన్నారు.అదనంగా జిల్లాలోనీ గ్యాస్ గోదాముల్లో సుమారు 4300 సిలిండర్లు నిల్వ ఉండగా, మరో 5000 సిలిండర్లు ట్రాన్సిట్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ (ఎల్పిజి) సరఫరా ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతోందని తెలిపారు.జిల్లాలో మొత్తం 87 పెట్రోల్ బ్యాంకులు 16 గ్రా+ గ్యాస్ ఏజెన్సీలు సక్రమంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు.జిల్లాలో ప్రతిరోజు సుమారు 90 కిలోలీటర్ల పెట్రోల్ 110 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం మెదక్ జిల్లాలో 570 కిలోలీటర్ల పెట్రోల్ 640 కిలోలీటర్ల డీజిల్ సమృద్ధిగా అందు బాటులో ఉన్నాయని తెలిపారు.సరఫరా యంత్రాంగం నిరంతరంగా కొనసాగుతున్నందున ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అక్రమ నిల్వలు,బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలను అరికట్టేందుకు సివిల్ సప్లైస్, రెవెన్యూ,లీగల్ మెట్రాలజీ పోలీస్ శాఖల సంయుక్త బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేటి వరకు మెదక్ జిల్లాలో పలు హోటల్లు రెస్టారెంట్ల యజమానులు గృహ అవసరాల కోసం (ఇళ్లలో) వాడే 14.2 కేజీల సిలిండర్లను,హోటళు ్లు, రెస్టారెంట్లు వ్యాపార సంస్థలలో వాడటాన్ని గుర్తించి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పౌర సరఫరాల శాఖ, పోలీస్, రెవిన్యూ ఆధ్వర్యంలో బృందాలు మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం లేదా చమురు కంపెనీల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి అన్నారు. కాబట్టి గ్యాస్ ఇంధనం కొరత లేదు కాబట్టి ప్రజలందరూ సమన్వయం పాటించాలని ఆయన తెలిపారు.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 3-22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL KAMAREDDY DISTRICT 503144. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE,RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR& MANAGING DIRECTOR KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net